క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి నర్సయ్య సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు భాస్కర్, సతీష్‌రెడ్డి, ఈగ నారాయణరెడ్డి, తరుణ్ కుమార్, యశ్వంత్, సంజీవ్ గౌడ్, అనంత్, సాయి కుమార్, అభిలాష్, మహమ్మద్ అయాన్, మహమ్మద్ అఫ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ సిటీ: పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కలిశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నూడా చైర్మన్ కేశ వేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్‌లు ఆయనను కలిసి పీసీసీ చీఫ్ పదవి చేపట్టి సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా అభినందించారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజమాతుల్లా, ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి నరేష్ జాదవ్ తదితరులున్నారు.

హక్కులను కాపాడాలి



మోపాల్: దోపిడీవర్గాలకు వ్యతిరేకంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య అన్నారు. మండలంలోని సిర్‌పూర్‌లో సోమవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా కంజర భూమయ్య మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమాల ద్వారా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వల్ల హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని, అందుకోసం ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకం కావాల్సిన అవసరముందన్నారు. నాయకులు అడ్డిక రాజేశ్వర్, గంగాధర్, సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్, చిన్న వాల్గోట్, పోత్నూర్ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి, హౌజింగ్ ఏఈ అనూష సోమవారం పరిశీలించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. పనులు పూర్తి కాగానే అధికారులకు సమాచారం ఇస్తే, వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే బిల్లు మంజూరవుతుందని ఎంపీడీవో తెలిపారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,14,200	వెండి(కిలో)	1,36,000
22 క్యారెట్స్	1,05,450	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	50	100	గోబిగడ్డ	10	20
కాకరకాయ	40	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	30	60
పాలకూర	70	140	కరివేపాకు	40	80
మెంతికూర	70	140	చామగడ్డ	30	60
కొత్తిమీర	30	60	చిక్కుడుకాయ	50	100
పుదీనా	40	80	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	40	80			

–సుభాష్‌నగర్

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- విద్యార్థి సంఘాల డిమాండ్
- తెయూ, జిల్లా కేంద్రంలో నిరసనలు



తెయూలో ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు



నగరంలో నినాదాలు చేస్తున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ యూనివర్సిటీ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్‌ఎఫ్) కన్వీనర్ సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్‌ఎఫ్ అధ్వర్యంలో వర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదుట విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయకపోవడంతో వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని లేదంటే తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఏఐఎస్‌ఎఫ్ కో–కన్వీనర్ చందు, వర్సిటీ నాయకులు ప్రసాద్, అజయ్, రజిత, భార్గవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో..

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సోమవారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నాయకులు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయివేట్ విద్యాసంస్థలకు గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక అప్పులు చేసి మరి కాలేజీలను నడుపుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభోద్, నాయకులు రమేష్, దినేష్, అంజి విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి



వర్క్ షాపులో పాల్గొన్న పోలీసులు, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని సీపీ సాయిచైతన్య అన్నారు. నగరంలో సోమవారం సేవ్ లైఫ్ ఫౌండేషన్, మెర్సిడెస్ బెంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సీఎస్ఆర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులకు శాస్త్రీయ ప్రమాద దర్యాప్తు ఉత్తమ పద్ధతిపై వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అనేక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తున్నామన్నారు. ప్రమాద ప్రదేశాలలో కీలకమైన ఆధారాల గుర్తింపు, వాహనాల ప్రదేశాల తనిఖీలు, ఫోటోగ్రాఫికల్ డాక్యుమెంటేషన్ ప్రాముఖ్యతను వివరించారు. సేవ్ లైఫ్ ఫౌండేషన్ సీఈవో పియుష్ తివారి మాట్లాడుతూ.. రోడ్డు భద్రతను పెంపొందించడం, రోడ్డు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తుందన్నారు. నిజామాబాద్‌ను రోడ్డు భద్రతకు నమూనాగా మార్చడంలో నాయకత్వం వహిస్తామన్నారు. జిల్లా పోలీసులు ఉన్నారు.

పీఆర్‌సీ అమలుకు చర్యలు చేపట్టాలి



డిచ్‌పల్లి: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి ఐదేళ్లకోసారి ఇవ్వాల్సిన పే రివిజన్ కమిషన్ (పీఆర్‌సీ) గడువు ముగిసి రెండేళ్లయిన నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తక్షణమే పీఆర్‌సీ అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ (డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష పాస్ కావాలనే నిబంధనను తొలగింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. డీటీఎఫ్ ప్రతినిధులు ఒమాజీ, పెంటన్న, రాందాస్, డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు హకీమ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న కలెక్టర్

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: ఇటీవల నిర్వహించిన యూత్ ఫెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సోమవారం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బహుమతులను అందజేశారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయిలో జిల్లా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ నగదు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. అడిషనల్ కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీవో పీడీ సాయాగౌడ్, డీఎంహెచ్‌వో రాజశ్రీ, డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు. డీపీఎం సుధాకర్, టీబీసీవో రవిగౌడ్, నవీన్ పాల్గొన్నారు.

పింఛన్లు పెంచే వరకు ఉద్యమిస్తాం



మోపాల్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పింఛన్ రూ.6వేలు, ఇతర పెన్షన్లు రూ.4వేలకు పెంచాలని, లేకుంటే పింఛన్లు పెంచే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రొడ్డ ప్రవీణ్ మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వీహెచ్‌పీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిర్బంధించారు. అనంతరం ఇన్‌చార్జి తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. పింఛన్ల పెంపుపై ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సుస్మిత అక్కడికి చేరుకుని నాయకులను సముదాయించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్, వీహెచ్‌పీఎస్, ప్రజాసంఘాల నాయకులు ఎల్లయ్య, పెద్దోళ్ల యమున, బీరప్ప, ఎస్‌కే సలీమ్, పోశెట్టి దేశాయ్, ప్రశాంత్, చిట్టి కృష్ణవేణి, అసది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ కుమార్ గౌడ్‌కు ఘన నివాళి



సమావేశంలో మాట్లాడుతున్న సునీల్ గౌడ్

నిజామాబాద్ లీగల్: ఇటీవల మృతిచెందిన సీనియర్ న్యాయవాది, మాజీ ప్రభుత్వ ప్లీడర్ కిరణ్ కుమార్‌గౌడ్‌కు నిజామాబాద్ బార్ అసోసియేషన్, జిల్లా జ్యుడీషియరీ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని జిల్లా కోర్టు హాల్‌లో సోమవారం బార్ అసోసియేషన్, జిల్లా జ్యుడీషియరీ ఆధ్వర్యంలో వేర్వేరుగా కిరణ్‌కుమార్ సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా కిరణ్ చిత్రపటానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరతలక్ష్మి మాట్లాడుతూ.. కిరణ్ అందించిన న్యాయసేవలను కొనియాడారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ మాట్లాడుతూ.. కిరణ్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదనపు జిల్లా జడ్జిలు శ్రీనివాస్, ఆశాలత, హరీష, సీనియర్ సివిల్ జడ్జిలు ఉదయ్ భాస్కర్‌రావు, సాయిసుధ, జూనియర్ సివిల్ జడ్జిలు హరి కుమార్, శ్రీనివాస్‌రావు బార్ అధ్యక్షులు సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు, కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, బార్ అధ్యక్షుడు మామిళ్ల సాయరెడ్డి, మాణిక్ రాజు, ప్రభుత్వ ప్లీడర్ ఆమీదాల సుదర్శన్, బార్ ఉపాధ్యక్షుడు దిలీప్, జగన్మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

‘యాత్రా దానం’ సద్వినియోగం చేసుకోవాలి

ఖలీల్‌వాడి: ఆర్టీసీ ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడం, ప్రయాణికులకు విభిన్నమైన సేవలను అందించడం కోసం యాత్రాదానం పథకంను ప్రారంభించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆనంద్ సోమవారం తెలిపారు. గత నెల 27 నుంచి కార్పొరేషన్ అంతటా టూర్ ప్యాకేజీలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ టూర్ ప్యాకేజీలను మరింత ప్రోత్సహించే విధంగా యాత్రా దానం ‘గిఫ్ట్ ఏ బస్ ట్రావెల్’ పేరుతో ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం కింద కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, విద్యాసంస్థలు, సమాజ సేవా సంస్థలు, సంయుక్త కుటుంబాలు, వ్యక్తులు తదితరులు స్పాన్సర్షిప్ ద్వారా బస్సు యాత్రలను అందించాలన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, వికలాంగులు, ఇతర అర్హులైన వర్గాలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్పాన్సర్లు చెల్లించిన మొత్తాన్ని కార్పొరేషన్ ప్రత్యేక ఖాతాలో జమ చేసి, లబ్ధిదారుల కోసం ఆర్టీసీ ద్వారా సమయానుకూలంగా ప్రత్యేక బస్సులు నడిపించబడతాయన్నారు. ఈ పథకం ద్వారా సమాజంలోని నిరుపేదలు, అనాథలు, వృద్ధులు, వికలాంగులు వంటి వర్గాలకు సాంఘిక ప్రయోజనం కలిగే విధంగా సార్థకమైన యాత్రా అనుభవం కల్పించడమే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమన్నారు. సమాచారం కోసం నిజామాబాద్ డిపో–1– 9959226016, నిజామాబాద్ బస్ స్టేషన్ మాస్టర్– 9490410939ను సంప్రదించాలన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఊరపండుగ



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో సోమవారం ప్రజలు ఊరపండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వీడీసీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి డోలోత్సవం నిర్వహించారు.



ఇందూరుకు వారాహి మాత!

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోకి సోమవారం వారాహి మాత పంచలోహ విగ్రహం తరలివచ్చింది. ఆర్యనగర్ అమ్మ వెంచర్‌లోని ఆలయంలో విగ్రహాన్ని అమావాస్య రోజు ప్రతిష్ఠించనున్నారు. అప్పటివరకు విగ్రహాన్ని దుబ్బలోని సార్వజనిక్ గణేష్ మండపంలో ఉంచనున్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నిజామాబాద్ సిటీ: పోలీసులు అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు హైదరాబాద్ వెళ్తున్న సీఐటీయూ నాయకులను, అంగన్‌వాడీ సిబ్బందిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. నగరంలోని రమేష్ బాబును పోలీసులు సోమవారం గృహనిర్బంధం చేశారు. అలాగే జిల్లాకేంద్రంలోని పలువురు సీఐటీయూ నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి మధ్యాహ్నం తర్వాత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్బంధం ద్వారా ఉద్యమాన్ని అణచాలనుకోవటం అవివేకమన్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు శంకర్ గౌడ్, వేషాల గంగాధర్, నాయక్‌వాడి శ్రీనివాస్, నూర్జహాన్, కైది దేవగంగు, మంగాదేవి, గోదావరి, కరుణ, లక్ష్మీలను అరెస్టుచేయడం తగదన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు

ఖలీల్‌వాడి: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని సీపీ సాయిచైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని, విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా పొందాలని అన్నారు. ఊరేగింపులు, బహిరంగ సభల్లో డీజేలకు అనుమతి తప్పనిసరన్నారు. మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటీ నిబంధనలు నిర్వాహకులు తప్పనిసరి పాటించాలన్నారు. జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈమేరకు జిల్లాలోని పోలీసు అధికారులకు ఉత్తర్వులు జారీ చేశామని, ఈనెల 16 నుంచి 30 వరకు అమలులో ఉంటుందన్నారు.

నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



ముప్ప గంగారెడ్డిని సన్మానిస్తున్న డైరెక్టర్లు



ఏఎంసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

సుభాష్‌నగర్: తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డిని సందర్భంగా కార్యాలయంలో ఉద్యోగులు, డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ అపర్ణ, డైరెక్టర్లు రాజలింగం, మారుతీ మల్లేష్, గంగారెడ్డి, దేవ కరుణ, బాగారెడ్డి, నరేందర్, రఘువీర్, మహ్మద్ ఈసా, వెంకటేశ్వర్‌రావు, రాజన్న, మంగ్యా, గ్రేడ్–3 సెక్రటరీ మధుసూదన్, సిబ్బంది కిషన్, సంజయ్, గురుదాస్‌రెడ్డి, శంకర్ దాస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. దాతలు కాట్‌పల్లి నర్సారెడ్డి, సాప్పరి వినోద్, జక్కం బాలకిషన్, చిట్ల శ్యామ్, రఘు కలిసి 80 స్పోర్ట్స్ దుస్తులు అందించారు. హెచ్‌ఎం లింగన్న, అక్బర్, బొంబాయి మహేందర్, రంజిత్ రవికుమార్, వెంకటేష్, నట్ల తిరుపతి పాల్గొన్నారు.

సోషల్ సైన్స్ డీన్‌కు సన్మానం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి సోషల్ సైన్స్ డీన్‌గా ఇటీవల నియామకమయ్యారు. ఈసందర్భంగా ఆయనను సోమవారం హెచ్‌వోడీ పున్నయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు సత్కరించారు. బీవోఎస్ చైర్మన్ సంపత్, అసోసియేట్ ప్రొఫెసర్ పాత నాగరాజు, అకడమిక్ కన్సల్టెంట్లు శ్రీనివాస్, దత్తహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలి హాస్టల్ కార్యదర్శికి..

ఇందల్వాయి: నగరంలోని జిల్లా పద్మశాలి వసతి గృహం కమిటీ ఎన్నికల్లో కల్చరల్ ప్రధాన కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్ విజయం సాధించారు. ఈసందర్భంగా మండలానికి చెందిన పద్మశాలీలు, బీజేపీ నాయకులు మండల కేంద్రంలో సోమవారం శ్రీనివాస్‌ను సన్మానించారు.

బాధిత కుటుంబాలకు చేయూత

ధర్పల్లి: మండల కేంద్రంలోని గోసంగి కాలనీలో ఇటీవల రెండు ఇళ్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలను సోమవారం మండల బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. అలాగే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. నాయకులు పీసు రాజుపాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, భూమేష్, శ్రీనివాస్ నాయక్, వెంకట్ రాజ్, చిన్నారెడ్డి ఉన్నారు.

బడికి విరాళం అందజేత

ధర్పల్లి: మండలంలోని వాడి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌కు యువతరం యూత్ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని వితరణ చేశారు. ఈసందర్భంగా నగదును సోమవారం వారు హెచ్ఎం ప్రసన్నకుమార్‌కు అందజేశారు. యూత్ అధ్యక్షుడు మహేందర్, వీడీసీ చైర్మన్ సాయిలు, యూత్ సభ్యులు సృజన్, శ్రీకాంత్, నవీన్ , రుతిక్, బాలరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్ డే



నిజామాబాద్ నాగారం: నగరంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో ఇంజినీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్కిటెక్ట్ వెంకటేష్, బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ లెక్చరర్, ఇంజినీర్ కైరంకొండ ప్రకాష్‌లను సన్మానించారు. క్లబ్ ప్రతినిధులు అబ్బాయి లింబాద్రి, రాఘవేందర్, చెన్న రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సిర్‌పూర్ పాఠశాలలో హిందీ దివస్

మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ.. దేశంలోని ప్రజలందరినీ ఏకం చేసే అనుసంధాన భాష హిందీ అని, విద్యార్థులు ఈ భాషను నేర్చుకొని, అఖిల భారతస్థాయిలో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం హిందీభాషలో వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి నీలేశ్, అక్బర్ బాషా, వందన, డాక్టర్ కాసర్ల, లలిత పాల్గొన్నారు.

పేద ఆర్య వైశ్యులకు పెన్షన్ల పంపిణీ

నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ ఆర్యవైశ్య పట్టణ సంఘం, ధన్‌పాల్ లక్ష్మీబాయి విటల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో 52 మంది పేద ఆర్యవైశ్యులకు ఒక్కొక్కరికి రూ. 500, నిత్యవసర సరుకులు అందజేశారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ధన్‌పాల్ శ్రీనివాస్ గుప్తా, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల ప్రభాకర్ గుప్తా, కోశాధికారి గాలి నాగరాజు గుప్తా, కన్వీనర్ కొమ్మ సుధాకర్ గుప్తా పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: 2010కి ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తపస్ నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరికి కృష్ణవేణి, భట్టు బద్రినాథ్ రాష్ట్రబాధ్యులు రామకృష్ణ రెడ్డి, డింగరి మధుసూదన్, గోవర్ధన్, శ్రీనివాస్, సుదర్శన్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ నాయకుడు, బాపూజీ వచనాలయం చైర్మన్ గడ్డం భక్తవత్సలం నాయుడు సోదరుడు, తెలంగాణ ఉద్యమకారుడు లీలావినోద్ ఇటీవల మృతిచెందారు. దీంతో నగరంలోని బాధిత కుటుంబాన్ని సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శించారు. లీలావినోద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్‌గౌడ్, రూరల్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, గడిలశ్రీరాములు, అమృతపూర్ గంగాధర్, అగ్గు భోజన్న, భాగిర్తి బాగారెడ్డి ఉన్నారు.

గంజాయి తాగిన వారి నుంచి వసూళ్లకు పాల్పడిన కానిస్టేబుల్!

ఖలీల్‌వాడి: నగరంలో గంజాయి తాగిన వారి నుంచి ఓ కానిస్టేబుల్ తన అనుచరుడితో కలిసి వసూళ్లకు పాల్పడ్డారు. దీనిపై సీపీ సాయిచైతన్య సీసీఎస్ విచారణ చేపట్టినట్లు సోమవారం తెలిపారు. సదరు కానిస్టేబుల్‌ను తను పని చేసే శాఖకు అటాచ్ చేసినట్లు సమాచారం. కానిస్టేబుల్‌కు సహకరించిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

వేధిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నవీపేట మండలం అల్జాపూర్ గ్రామానికి చెందిన గైని పంచశీల పోలీస్ ప్రజావాణిలో సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తన భర్త మృతి చెందగా, ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నట్లు చెప్పారు. అల్జాపూర్ గ్రామానికి చెందిన సంతోష్ తనను వేధింపులకు గురి చేస్తున్నాడని, రాత్రివేళలో ఫోన్ చేయడం, ఇంటికి వచ్చి అసభ్యంగా ప్రవర్తించడంతో మానసికంగా కుంగిపోతున్నట్లు తెలిపారు. ఆ వ్యక్తితో ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జాతీయస్థాయి కార్యశాలలో గుండారం ఉపాధ్యాయుడు

నిజామాబాద్ రూరల్: ‘భారతీయ సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో పాఠశాలల పాత్ర’ అనే అంశంపై గౌహతిలో జరుగుతున్న జాతీయస్థాయి కార్యశాలలో జిల్లాలోని గుండారం ఉపాధ్యాయుడు దస్తగిరి పాల్గొన్నారు. కార్యక్రమానికి పన్నెండు రాష్ట్రాల నుంచి 72 మంది టీచర్లను ఎంపిక చేయగా, తెలంగాణ నుంచి దస్తగిరితోపాటు 9 మంది ఎంపికయ్యారు. సోమవారం తెలంగాణ సంస్కృతి వారసత్వ సంపదల సుచారిత్రకప్రత్యేకతను ఆయన వివరించారు.

విద్యార్థుల యూనిఫామ్స్ కోసం విరాళం

జక్రాన్‌పల్లి: అర్గుల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు యూనిఫామ్స్ కోసం సోమవారం దాత ఏనుగు రవీందర్‌రెడ్డి రూ. 30వేలు విరాళం చెక్కును అందజేశారు. ఎంఈవో శ్రీనివాస్, వీడీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.